షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 294 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 10 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 294 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 10 September 2024 PAGES : 8 PRICE : 5/-

ప్రజల కోసమే నా జీవితం అంకితం

- ప్రజలంతా నా వెంట నిలిచారు
- ప్రజల ముఖాల్లో నవ్వు చూద్దామనుకుంటుంటే, ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కో ఇంట్లో ఒక్కో విషాద ఘటన ఉంది
- అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయిస్తున్నాం.
- ప్రజలు నిలదొక్కుకునేందుకు మా ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తోంది"
- జగన్ విజయవాడకు వచ్చి బురదలో తిరిగితే పాపాలు కొంతైనా పోయేవి: చంద్రబాబు
- ప్రజల కష్టాలను, ఇబ్బందులను తీర్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామన్న చంద్రబాబు
- తనతో పాటు మంత్రులు, అధికారులు బురదలో తిరుగుతున్నారని వ్యాఖ్య

అమరావతి

'ప్రజల కోసమే నా జీవితం మొత్తం పని చేస్తా' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విజయవాడలో వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ యుద్ధం రేపటితో ముగిస్తే.. ఇక ఏపీ పునర్నిర్మాణంపై దృష్టి పెడతామని అన్నారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈరోజు(సోమవారం) ముఖ్యమంత్రి పర్యటించారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి బాధలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... సింగ్‌నగర్‌లో వరద వచ్చిన తొలి రోజు తాను పర్యటించినప్పటికీ, ఇప్పటి పరిస్థితుల్లో చాలా పురోగతి ఉందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. - మిగతా3లో

ఐదేళ్లు జగన్ టెర్రరిస్ట్‌లా ఏపీని పాలించారు

- రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- అక్రమంగా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారు
- రూ.3000 వేల కోట్ల మోసం అంటూ.. 30 పైసలు కూడా బయట పెట్టలేకపోయారు
- జగన్ రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మాన ప్రాణాలనైనా తీస్తారు

అమరావతి

వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ.. ఈ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తున్నామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ఒక టెర్రరిస్ట్‌లా గత ఐదేళ్లు ఏపీని పరిపాలించారని విమర్శలు చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఎవరికీ నిద్రలేదని - మిగతా3లో

మీ గొంతు తగ్గించుకోండి

- చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ వార్నింగ్
- గడిచిన రెండు గంటల నుంచి ఆయన్ని గమనిస్తున్నా
- గొంతును తగ్గించి మాట్లాడాలని హెచ్చరించారు
- ముగ్గురు జడ్జీల ముందు మీరు మాట్లాడుతున్నారు
- మీరేమి జనాలను ఉద్దేశించి మాట్లాడటం లేదు
- గట్టిగా వాదించిన ఓ లాయర్‌పై అసహనం

విచారణలో ఒక్కో అంశం బయటకు వస్తోంది

- ప్రకాశం బ్యారేజీని పడవలు ఢీకొట్టిన ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నాం
- అందరికీ అన్నం పెట్టే అన్నదాతలకు నష్టం కలిగించాలనుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు..
- మా ప్రభుత్వం నిర్మాణం పరంగా దృష్టిసారిస్తుంటే ప్రతిపక్షం విధ్వంసం దిశగా ముందుకెళ్తోంది
- ఘటనపై ముఖ్యమంత్రి చాలా సీరియస్ గా ఉన్నారు
- కౌంటర్ వెయిట్ల పునరుద్ధరణ పనులను రెండు రోజుల్లో పూర్తిచేస్తాం
- మీడియాతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

గుంటూరు

ప్రకాశం బ్యారేజీని అయిదు పడవలు ఢీకొన్న ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని..అందరికీ అన్నంపెట్టే అన్నదాతలకు నష్టం చేకూర్చడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. మంగళవారం మంత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు. 1854 నుంచి 1952 వరకు దాదాపు 100 సంవత్సరాల పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు బ్యారేజీ సేవలందించిందని.. 1952 లో వచ్చిన వరదలకు బ్యారేజీ దెబ్బతినడంతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారి పేరును పెట్టడం జరిగిందన్నారు. ఆపై 1957 నుంచి దాదాపు 13.8 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది ప్రజలకు తాగునీరు ప్రకాశం బ్యారేజీ ద్వారా అందుతున్నాయి. ఈ బ్యారేజీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు - మిగతా3లో

విదేశీ గడ్డపై భారత్‌ను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

- పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు
- దేశంలో ఇవాళ ఎన్నో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి
- సరైన శిక్షణ ద్వారా యువతకు అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది
- యువతకు నైపుణ్య శిక్షణ నిరంతర ప్రక్రియని, దీన్ని తాము కొనసాగిస్తామని స్పష్టం



మరో వైరస్‌ను గుర్తించిన చైనా

- మెదడుని దెబ్బతీసే లక్షణాలు గుర్తింపు
- వెట్‌ల్యాండ్ అనే ప్రమాదకర వైరస్‌ను గుర్తించిన చైనా
- 2019 జూన్‌లో తొలిసారి గుర్తింపు
- 'ది న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్'లో ప్రచురితమైన అధ్యయనం

జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు

ఎల్లుండి తీర్పును వెలువరించనున్న ఏపీ హైకోర్టు

జనరల్ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న జగన్

ఇరువైపుల సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు

గుంటూరు

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ అంశంలో ఎల్లుండి తీర్పును వెలువరించనుంది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్ట్ రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్ట్ కోసం - మిగతా3లో

రద బాధితులకు దినసరి కూలీ రూ. 600 విరాళం..

స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు గుడపర్తి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి రూ.600 విరాళం
- ఈ విషయాన్ని అతడు ఎక్స్ వేదికగా వెల్లడించడంతో స్పందించిన జనసేనాని
- మీ కష్టార్జితం నుండి వరద బాధితులకు సాయం చేయడం స్ఫూర్తిదాయకమంటూ పవన్ కితాబు

అమరావతి

ఏపీలో భారీ వరదల కారణంగా ముంపు ప్రాంతాల ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది. చాలా మంది నిరాశ్రయుల య్యారు. దీంతో ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రాజకీయ, సినీ ప్రముఖులు తమవంతు సాయం చేస్తూ వరద బాధితులను ఆదుకుంటున్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఓ దినసరి కూలీ కూడా ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం ప్రకటించడం విశేషం. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ బతికే గుడపర్తి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి రూ. 600 సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇచ్చాడు. ఈ విషయాన్ని అతడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించాడు. "ఈరోజు నేను పనికి వెళ్లి సంపాదించిన ఈ 600 విజయవాడ వరద బాధితులకు ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపిస్తున్నాను. ఆదివారం పని ఉంది. ఆ డబ్బులు కూడా పంపిస్తాను. నాకు - మిగతా3లో

విచారణలో ఒక్కో అంశం బయటకు వస్తోంది

-మొదటిపేజీ తరువాయి

వరప్రదాయనిగా నిర్విరామంగా సేవలందిస్తోంది. ఆ విధంగా పాత ఆనకట్ట వంద సంవత్సరాలు, కొత్త ఆనకట్టకు దాదాపు 70 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దాదాపు 170 సంవత్సరాల ఘన చరిత్ర ప్రకాశం బ్యారేజీ కి ఉంది. 11,42,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చిన కీలక పరిస్థితిలో ఐదు పడవలు ప్రకాశం బ్యారేజీని ఢీకొనడం వెనుక కుట్ర కోణం ఉందనే అభిప్రాయం అందరిలోనూ ఉంది. ఘటనపై వాస్తవాలను వెలికి తీసేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మర విచారణ సాగిస్తున్నాయి.

ఒక్కొక్కటి 40-50 టన్నుల బరువున్న ఐదు పడవలు అధిక వరద వస్తున్న సమయంలో ప్రకాశం బ్యారేజీకి చెందిన 67, 69, 70 గేట్లను దాటుకొని కౌంటర్ వెయిట్ ని బలంగా ఢీకొట్టడం జరిగింది. అదృష్టవశాత్తు బ్యారేజీకి సంబంధించిన ప్రధాన కట్టడానికి గానీ గేట్లకుగానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా బోట్లు కౌంటర్ వెయిట్ ను ఢీకొన్నాయి. నిజంగా గేట్లను గాని ప్రధాన కట్టడాన్ని గాని ఢీకొని ఉంటే ఐదారు జిల్లాలకు ఎంత నష్టం జరిగేదో ఊహించడానికి కష్టంగా ఉంది. ఈ మొత్తం ఘటనపై దర్యాప్తు చేయాలని ఇరిగేషన్ శాఖ నుంచి పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది. దర్యాప్తు చాలా వేగంగా జరుగుతోంది. ఈ మొత్తం ఘటన పలు అనుమానాలకు తావిస్తోందని.. రైతులు, రైతు సంఘాలు అంటున్నాయి. ఇలాంటి అధిక బరువు కలిగిన బోట్లను సాధారణంగా నది ఒడ్డున లంగర్ వేసి ఉంచుతారు. ఒక్కో బోటు విలువ రూ. 40-50 లక్షలు ఉంటే.. అంతటి విలువైన 3 బోట్లను ఒకే ప్లాస్టిక్ తాడుతో కట్టడం చాలా అనుమానాలకు తావిస్తోంది. ఇంతటి విలువైన పడవలను జాగ్రత్త చేసుకోకుండా ఉద్దేశపూర్వకంగానే ఇలా బ్యారేజీని ఢీకొట్టేలా చేశారా అనే అనుమానాలు పెద్దఎత్తున వస్తున్నాయి. మొత్తం ఐదు పడవల్లో ఒక పడవ గేట్ల మధ్య నుంచి కిందకు వెళ్లిపోగా మూడు పడవలను గుర్తించడం జరిగింది. మరో పడవ ఆచూకీ తెలుసుకుంటున్నాం. గుర్తించిన మూడు

పడవలకు యజమాని ఒకరే కావడం అనుమానానికి దారితీస్తోంది. ఈ పడవల యజమాని అయిన ఉషాద్రి.. కోమటి రామ్మోహన్ కు అనుచరుడిగా ఉన్నారు. ఈ రామ్మోహన్ తలశిల రఘురాంతో బంధుత్వం ఉండటం అనుమానాలకు తావిస్తోంది. గత ప్రభుత్వ అండదండలతో నందిగం సురేష్ వీరంతా సిండికేట్ గా ఏర్పడి డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను అక్రమంగా లూటీ చేశారు. పడవలకు వైఎస్ఆర్ సీపీ రంగులు కూడా ఉండడం.. ఈ బోట్లు అధికారిక పార్టీకి సంబంధించినవి అని చెప్పేలా రంగులు వేసుకున్న పరిస్థితి కనిపించింది. ఇలా దర్యాప్తులో ఒక్కో విషయం బయటకు వస్తోంది.

బోట్లను లంగరు వేసుకొని జాగ్రత్తగా పెట్టుకోవాలని స్థానికులు చెప్పినా సరే నిర్లక్ష్యం చేశారంటే వారి మనసులో వేరే తప్పుడు భావన ఉందని దర్యాప్తులో కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు బోట్లు అంతకుముందు గుంటూరు జిల్లా ఉద్ధండరాయునిపాలెం వైపు ఉండేవి.. ఈ వరదకు కొన్ని రోజుల ముందే వాటిని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వైపు తీసుకొచ్చి ప్లాస్టిక్ వైరుతో కట్టి ఉంచినట్లు తెలుస్తోంది. అంటే ఉద్దేశపూర్వకంగానే వరద వేగానికి కొట్టుకొచ్చేలా ఉంచారా అనే అనుమానం వస్తోంది. ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించి ప్రభుత్వానికి చెడ్డపేరు కలిగించాలనే ఆలోచన వారిలో ఉందా అనే అనుమానం వస్తోంది. వైఎస్ఆర్ సీపీకి మొదటి నుంచి కూడా కుర్చీ కోసం, పదవుల కోసం బరితెగించే మనస్తత్వం ఉంది. రైతు ఆరుగాలం శ్రమించి కష్టపడి పంట పండిస్తే ఆ పంటకు సైతం నిప్పు

పెట్టిన చరిత్ర వారిది. తప్పులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కఠిన చర్యలు తప్పవు. ప్రస్తుతం అనుభవజ్ఞులైన కన్నయ్య నాయుడు గారి నేతృత్వంలో కౌంటర్ వెయిట్లను ఐరన్ దిమ్మలతో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

రెండు రోజుల్లోగా పనుల పూర్తికి కృషిచేస్తున్నాం. ఏ చిన్న రిస్కు కూడా తీసుకోకుండా ఈ పనులు చేపడుతున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వరద ప్రవాహం వెళుతుండగానే తుంగభద్ర డ్యామ్ గేటును బిగించిన పని కన్నయ్యనాయుడు నేతృత్వంలో జరిగింది. వరద ప్రవాహానికి గేటు కొట్టుకుపోతే రైతుల కళ్ళల్లో నీళ్లు చూశాను.. మళ్లీ తిరిగి గేటు అమర్చిన తర్వాత అదే రైతుల కళ్ళల్లో ఆనందం చూసానని ఆరోజు కన్నయ్య నాయుడు చెప్పారు. అందుకే ఆయన సూచనలు సలహాలతో ప్రకాశం బ్యారేజీ విషయంలో కూడా ముందుకెళ్లాలని గౌరవ ముఖ్యమంత్రి సూచించారు. ఎక్కడా చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తూ రెండు రోజుల్లో పనుల పూర్తికి కృషి చేయడం జరుగుతుంది. రాజకీయపరంగా కాకుండా ప్రకాశం బ్యారేజీ భద్రత పరంగా ఘటనపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

ప్రజల కోసమే నా జీవితం అంకితం

-మొదటిపేజీ తరువాయి

"గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో నన్ను వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆ రోజు ప్రజలంతా నా వెంట నిలిచారు. నా పట్ల అంత ఆదరణ చూపిన ప్రజల కోసం నా జీవితం అంకితం చేసి పనిచేస్తా. నన్ను ఏ పేరుతో పిలిచినా పలుకుతూ, వారి మధ్యే ఉండి పని చేస్తా. ఈరోజు ప్రజలకు కష్టం వస్తే నేనూ వారి మధ్యలోనే ఉన్నాను. ఆ రోజూ బస్సులోనే ఉన్నాను, ఈ రోజూ బస్సులోనే ఉన్నాను. ప్రజల ముఖాల్లో నవ్వు చూద్దామనుకుంటుంటే, ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కో ఇంట్లో ఒక్కో విషాద ఘటన ఉంది. అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయిస్తున్నాం. ఈ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతాం. ప్రజలు నిలదొక్కుకునేందుకు మా ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తోంది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రకాశం బ్యారేజీపై కుట్ర పన్నారు...

మొదటి రోజు ప్రజలు చాలా బాధగా ఉండటం చూశానని అన్నారు. 9వ రోజు తమ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న పూర్తి నమ్మకం చూశానని తెలిపారు. బుడమేరుపై జగన్ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల 2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కొన్ని సందర్భాల్లో చివరి వ్యక్తికి సహాయం చేయలేకపోయామనే బాధ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బోట్ల ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర వైసీపీ నేతలు పన్నారని విమర్శలు చేశారు. మొన్నటి వరకూ ఇసుక దొంగ వ్యాపారం చేసిన బోట్లను, ప్రజలను ముంచేందుకు పంపించారని సీఎం

చంద్రబాబు ఆరోపించారు.

బుడమేరు ప్రాంతాన్ని కబ్జా చేశారు

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విజయవాడ వచ్చి బురదలో తిరిగి ఉంటే చేసిన పాపాలు కొంతైనా పోయేవని, కానీ బెంగళూరులో కూర్చొని తమపై బురద జల్లుతున్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారీ వరదల నేపథ్యంలో ప్రజల కష్టాలను, ఇబ్బందులను తీర్చడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నామన్నారు. తనతో పాటు మంత్రులు, అధికారులు కూడా వరదల్లో, బురదలో తిరుగుతున్నారన్నారు. వరదలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రజలు పడుతున్న బాధలు చెప్పలేనివని ఆవేదన వ్యక్తం చేశారు. బుడమేరుకు గండ్లు పడితే గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. పైగా బుడమేరు ప్రాంతాన్ని కబ్జా చేశారని ధ్వజమెత్తారు. ఇది పెద్ద సవాల్ అని, దీనిని అధిగమించుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. వరదల్లో నష్టపోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారికి ఆదాయం వచ్చే మార్గాలను చూపిస్తామన్నారు.

గత వైసీపీ ప్రభుత్వం పదిన్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి వెళ్లిందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వానికి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు చెప్పారు. లక్షల కోట్ల అప్పులు చేసి జగన్ గద్దె దిగిపోయారని, ఇప్పుడు కనీసం ఇక్కడకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకున్నా ఆయన పాపాలు కొంత పోయేవన్నారు.

ఆ చిన్నారులకు చంద్రబాబు ప్రశంస

పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం, పడమర విప్పర్రు గ్రామంలో శ్రీవిద్యానికేతన్ స్కూల్‌కు చెందిన చిన్నారులు వరద బాధితుల కోసం తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చారు. దీనికి సంబంధించి చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "చిన్నారులు అసాధారణ కరుణను ప్రదర్శించారు. మొత్తం రూ.31 వేలను సేకరించి అందించడం నిజంగా చాలా గ్రేట్. విద్యార్థుల్లో ఇలాంటి ఉదాత్తమైన విలువలను పెంపొందించడం పట్ల స్కూలు యాజమాన్యాన్ని అభినందిస్తున్నాను. అవసరం ఉన్న వారి పట్ల శ్రద్ధ వహించడం సాయం చేయడాన్ని వారికి బోధించడం చాలా గొప్ప విషయం. ఈ విలువలను విద్యార్థులు పాటించేలా చూసిన పాఠశాల యాజమాన్యాన్ని నేను అభినందిస్తున్నాను. ఇటువంటి సంఘటనలు మానవత్వంపై మన విశ్వాసాన్ని పునరుద్ధరిస్తాయి. దయగల, బాధ్యతగల పౌరుల నేతృత్వంలోని మంచి భవిష్యత్తును ఇలాంటి సంఘటనలు వాగ్దానం చేస్తాయి" అని పేర్కొన్నారు.

రాజమండ్రిలో చిరుత సంచారం

రాజమండ్రి : రాజమండ్రి దివాన్‌చెరువు సమీపంలో చిరుతపులి పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు లాలాచెరువు, దివాన్‌చెరువు సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. తూర్పుగోదావరి జిల్లా ఇంఛార్జి డీఎఫ్‌వో ఎస్.భరణి మీడియా సమావేశం నిర్వహించి దివాన్‌చెరువు సమీప ప్రాంతంలో లభ్యమైన పాదముద్రలను బట్టి ఇక్కడ సంచరించింది చిరుతపులిగా నిర్ధారణచేసినట్లు డీఎఫ్‌వో భరని దృవీకరించారు. రాజమండ్రి దివాన్‌చెరువు, లాలాచెరువు సమీపప్రాంతాల్లోని ముఖ్యంగా స్వరూప్ నగర్, పద్మావతి నగర్, రూప నగర్, శ్రీరామ్‌నగర్, తారకరామానగర్, ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈప్రదేశాల్లో చిరుత తప్పకుండా సంచరిస్తుందన్నారు. ఎవ్వరూ ఆరు బయట కూర్చొవద్దని, బయటకు రావాల్సి వస్తే వెంట టార్చ్‌లైట్ తప్పనిసరిగా తీసుకువెళ్లాలన్నారు. ముఖ్యంగా ఆరుబయట ఉండే బాత్‌రూమ్ తలుపులుకు గడియ పెట్టుకోవాలని, చిన్నపిల్లల్ని ట్యూషన్లుకు చీకటి పడిన తరువాత పంపవద్దని, పిల్లలు బయట ఆడుకోనివ్వ వద్దని హెచ్చరించారు ఇప్పటివరకు మనుషులపై ఎటువంటి దాడి జరగలేదని, త్వరలోనే చిరుతను పట్టుకుంటామన్నారు. అందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. అయితే చిరుత బిహేవియర్‌ను బట్టి ఎన్ని రోజుల్లో పట్టుకోగలము అనేది ఆధారపడి ఉంటుందని, అనుమానం ఉన్నచోట్ల ట్రాప్‌కెమెరాలను, బోన్లు ఏర్పాటు చేస్తున్నామని డీఎఫ్‌వో తెలిపారు. చిరుతకు సంబందించిన సమాచారం ఏమున్నా వెంటనే తెలపాలని సూచించారు. రాత్రి అయితే చాలు రాజమండ్రి శివారు ప్రాంత ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దివాన్‌చెరువు సమీప ప్రాంతంలో చిరుతపులి సంచారంతో భయం భయంగా గడుపుతున్నారు.

పులి సంచారం చేస్తున్న ప్రాంతాలుగా భావిస్తున్న చోట దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. పలు చోట్ల ఫెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేశారు. రాజమండ్రి శివారు ప్రాంతాలకు ముఖ్యంగా చిరుత పులులు దారితప్పి వచ్చిన సందర్భాలు చాలానే ఉన్నాయి.. రాజమండ్రి శివారు ప్రాంతంలోని దివాన్‌చెరవు ను ఆనుకుని దూరంలో అడ్డతీగల రిజర్వుఫారెస్ట్ ఉండగా అక్కడి నుంచే తరచూ చిరుత పులులు దారితప్పి ఇటువైపుగా వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఏదైనా జంతువును వేటాడే క్రమంలో దారితప్పి ఇలా జనావాసాల్లోకి చొరబడతాయని అటవీశాఖ అధికారులు తెలిపారు. రాజమండ్రి దివాన్‌చెరువు సమీపంలో చిరుతపులి పాదముద్రలు గుర్తించిన అటవీ శాఖ అధికారులు లాలాచెరువు, దివాన్‌చెరువు సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దివాన్‌చెరువు సమీప ప్రాంతంలో లభ్యమైన పాద ముద్రలను బట్టి చిరుతపులిగా నిర్ధారించినట్లు డీఎఫ్‌వో దృవీకరించారు. ముఖ్యంగా స్వరూప్‌నగర్, పద్మావతినగర్, రూప్‌నగర్, శ్రీరామ్‌నగర్, తారకరామానగర్, ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రిపూట ఎవ్వరూ ఆరుబయట కూర్చొవద్దని, బయటకు రావాల్సి వస్తే వెంట టార్చ్‌లైట్ తప్పనిసరిగా తీసుకువెళ్లాలన్నారు. చిన్న పిల్లల్ని ట్యూషన్లుకు చీకటి పడిన తరువాత పంపవద్దని, పిల్లల్ని బయట ఆడుకోనివ్వద్దని హెచ్చరించారు.

'ఈ నెంబరుకు కాల్ చేయండి'

ఇప్పటివరకు మనుషులపై ఎటువంటి దాడి జరగలేదని, త్వరలోనే చిరుతను పట్టుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నట్లు డీఎఫ్‌వో వెల్లడించారు. అనుమానం ఉన్నచోట్ల ట్రాప్ కెమెరాలు, బోన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిరుతకు సంబందించిన సమాచారం ఏమన్నా తెలిస్తే 18004255909 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మరోవైపు, చిరుత సంచారంతో రాజమండ్రి శివారు ప్రాంత ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దివాన్‌చెరువు సమీప ప్రాంతంలో భయం భయంగా గడుపుతున్నారు. పులి సంచారం చేస్తున్న ప్రాంతాలుగా భావిస్తున్న చోట దండోరా వేయించి ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. పలు చోట్ల ఫెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేశారు.

చంద్రబాబు ఇల్లు మునిగింది.. అందుకే కలెక్టరేట్ లో ఉంటున్నారు: కాకాణి

నీటిని విడుదల చేయాలని అధికారులు చెపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్న కాకాణి

జగన్ నీళ్లలోకి దిగిన తర్వాతే చంద్రబాబు నీళ్లలోకి దిగారని ఎద్దేవా

వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శ

వరద నివారణ చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఎప్పుడూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి మాట్లాడే చంద్రబాబు వరద తీవ్రతను ఎందుకు అంచనా వేయలేకపోయారని ప్రశ్నించారు. బుడమేరుకు 1964లోనే వరద వచ్చిందని... అప్పుడు 10 మంది మృతి చెందారని తెలిపారు. భారీ వరద వచ్చే అవకాశం ఉందని, నీటిని విడుదల చేయాలని అధికారులు చెపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ముంపు ప్రాంతాల్లో ఉండే వారిని పునరావాస కేంద్రాలకు ఎందుకు తరలించలేదని కాకాణి ప్రశ్నించారు. చంద్రబాబు తన ఇంటి నుంచి పునరావాస కేంద్రమైన కలెక్టరేట్ కి వెళ్లారని చెప్పారు. చంద్రబాబు ఇల్లు నీటిలో మునిగిందని... అందుకే ఆయన తన ఇంటికి పోవడం లేదని... వరదలు తగ్గిన తర్వాతే ఇంటికి వెళ్తానని చెపుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ మోకాలు లోతు నీళ్లలోకి దిగిన తర్వాతే చంద్రబాబు నీళ్లలోకి దిగారని చెప్పారు. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రేషన్ వాహనాలనే ఇప్పుడు ప్రభుత్వం వాడుతోందని కాకాణి అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే ప్రకాశం బ్యారేజీని వైసీపీ నేతలకు చెందిన బోట్లు ఢీకొన్నాయని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రైల్వే ట్రాక్ పక్కన చంద్రబాబు నిలబడితే... చంద్రబాబుకు తప్పిన పెను ప్రమాదం అని ప్రచారం చేసుకున్నా రని దుయ్యబట్టారు. హైదరాబాద్ లో హైడ్రా చర్యలను పచ్చ మీడియా ప్రశంసిస్తోందని... గతంలోనే జగన్ అక్రమ కట్టడాలను కూల్చడం ప్రారంభించారని చెప్పారు.

జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు

-మొదటిపేజీ తరువాయి

దరఖాస్తు చేసుకున్నారు. అయితే కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్ట్ కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏడాదికి పాస్‌పోర్ట్ ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే తనకు అయిదేళ్లకు పాస్‌పోర్ట్ కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం సుదీర్ఘ వాదనలు విన్నది. అనంతరం తీర్పును వాయిదా వేసింది.

చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి ఏడాది... ఆరోజు ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారు: మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు నేడు చంద్రబాబు కష్టపడుతున్నారన్న మంత్రి

వైసీపీ చేసిన పనికి ఇప్పుడు విజయవాడ మునిగిపోయిందని ఆగ్రహం

కేంద్రమంత్రులను పిలిపించుకొని వరద పరిస్థితులను వివరించారని వెల్లడి

వైసీపీ పాలనలో చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆ రోజు ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారని, ఈరోజు భారీ వరదల కారణంగా ప్రజలు కన్నీళ్లు పెట్టుకోకూడదని సీఎం నిత్యం కష్టపడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి సరిగ్గా ఏడాది అవుతోందన్నారు. నాడు ప్రతిపక్ష హోదాలో, నేడు సీఎంగా ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు చంద్రబాబు తాపత్రయపడుతున్నారన్నారు. బుడమేరు కట్ట మీద మట్టిని దోచుకెళ్లారని, వైసీపీ చేసిన పనికి ఇప్పుడు విజయవాడ మునిగిపోయిందని ఆరోపించారు. భారీ వరదల సమయంలో పడవలు తీసుకువచ్చి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. తొమ్మిది రోజులుగా చంద్రబాబు కలెక్టరేట్‌లోనే ఉండి కేంద్రమంత్రులను పిలిపించుకొని వరద పరిస్థితులను వారికి వివరించినట్లు చెప్పారు. ఆ రోజు చంద్రబాబును అరెస్ట్ చేయడం హెడ్ లైన్ అయిందేమో... కానీ ప్రజలు మాత్రం వైసీపీకి అధికారం లేకుండా చేశారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. నాడు చంద్రబాబును తప్పుడు కేసులో అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కేవలం అమరావతి మీదే కాదు... విజయవాడ మీద కూడా పగబట్టారన్నారు. రుషికొండపై సమీక్ష చేసిన జగన్ బుడమేరుపై కూడా సమీక్ష చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. చంద్రబాబును చూసి జగన్ నేర్చుకోవాలని హితవు పలికారు.

ఐదేళ్లు జగన్ టెర్రరిస్ట్‌లా ఏపీని పాలించారు..

-మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నట్లుగా వ్యవహరించారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు. అక్రమంగా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. రూ.3000 వేల కోట్ల మోసం అంటూ.. 30 పైసలు కూడా బయట పెట్టలేకపోయారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మాన ప్రాణాలనైనా తీస్తారని ఆరోపించారు. నాడు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చుట్టంలా వాడుకున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు.

నేడు పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు బెంగళూరులో కూర్చుని జగన్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. వరదబాధితులకు సాయం చేయకపోగా.. పిచ్చి ప్రేళాపనలు పేలుతున్నారని విమర్శించారు. చంద్రబాబు చొరవతోనే విరాళాలు ఇవ్వడానికి పలువురు ముందుకు వస్తున్నారని వివరించారు. భారీ వర్షాల సమయంలో యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రశంసించారు. కేంద్రమంత్రులు సైతం వచ్చి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, బాధితులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెబుతున్నారని అన్నారు. అబద్దాలను నమ్ముకున్న వైసీపీకి భవిష్యత్ లేదని ఆక్షేపించారు. వైసీపీలో ఆ 11 సీట్లు కూడా పోయి జగన్ ఒక్కడే ఆ పార్టీలో మిగలడం ఖాయమని ఎద్దేవా చేశారు, చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని.. తమ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

రద బాధితులకు దినసరి కూలీ రూ. 600 విరాళం.. స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

-మొదటిపేజీ తరువాయి

స్ఫూర్తి పవన్ కల్యాణ్ గారు. కష్టాలు అనేవి అందరికీ వస్తూ ఉంటాయి. ఆ కష్టం ఏంటన్నది కష్టపడిన వాడికి మాత్రమే తెలుస్తుంది" అని గుడపర్తి సుబ్రహ్మణ్యం ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. సుబ్రహ్మణ్యంను అభినందిస్తూ స్పెషల్ ట్వీట్ చేశారు. రోజువారీ కష్టం చేసుకుంటూ సంపాదించిన మీ కష్టార్జితం నుండి వరద బాధితులకు సాయం చేయాలనుకున్న మీ ఆలోచన స్ఫూర్తిదాయకం అంటూ జనసేనాని ప్రశంసించారు. "రోజువారీ కష్టం చేసుకుంటూ సంపాదించిన మీ కష్టార్జితం నుండి వరద బాధితులకు సహాయం అందించాలనుకున్న మీ ఆలోచన స్ఫూర్తిదాయకం. ఆపదలో ఉన్నవారికి మనస్ఫూర్తిగా ఇచ్చే ప్రతీ రూపాయి విలువైనదే. అది చిన్నది అని సంకోచించే వారికి ఇది ఒక ప్రేరణ. నిస్వార్థంగా ప్రజల కష్టాల కోసం ఆలోచించి ముఖ్యమంత్రి సహాయనిధికి గుడపర్తి సుబ్రహ్మణ్యం అందించిన రూ. 600 చాలా విలువైనవి. మీకు హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

వైసిపి నాయకుల వెన్నుపోటుతోనే ఓటమి చెందా

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 9)

ప్రత్యర్థుల బలం వల్ల తాము ఓడిపోలేదని, వైఎస్సార్ సీపీలో ఉన్న వెన్నుపోటు దారులవల్లే ఓటమి చెందామని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు అన్నారు. పగలు, రాత్రి వలె గెలుపు ఓటములు ఉంటాయని అన్నారు. కంభం మండలం జంగంగుంట్ల గ్రామంలో గణేశ ఉత్సవాలలో అన్నా రాంబాబు మాట్లాడారు. ఆనారోగ్య కారణాలతో 2024 ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించిన తాను, గిద్దలూరుతోనే నా అనుబంధం అని చెప్పిన తాను పార్టీ విధేయుడినై జగనన్న మాట మేరకే మార్కాపురంలో పోటీ చేశానని స్పష్టం చేశారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలతో తనది విడదీయరాని బంధమని, గిద్దలూరు ప్రజలను ఉద్దేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. గిద్దలూరు నియోజకవర్గంతో తనకున్న అనుబంధం గుర్తుకుతెచ్చుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద రెండవ ఆధిక్యతనిచ్చి ఆదరించిందన్నారు. కార్యక్రమంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జునరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎన్ చెన్నారెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వై.పాలెంలో జోరుగా రేషన్ దందా

డీలర్ల నుండి కొనుగోలు చేసి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న మాఫియా

ఎర్రగొండపాలెం కేంద్రంగా పాలిష్ వేసి రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నా వైనం

కులాల వారీగా పంచుకొని సాగిస్తున్న అక్రమ బియ్యం వ్యాపారం

మామూళ్ల మత్తులో గోడౌన్ అధికారులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 9)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కడుపు ఆకలి తీర్చేందుకు ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం పెద్దలకు కడుపు నింపుతుంది. ప్రతి నెలా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అడ్డగోలుగా అక్రమ రవాణా జరుపుతూ పెద్దలకు వరంగా మారింది. జిల్లాకు చివరి ప్రాంతమైన ఎర్రగొండపాలెంలో మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నట్లుగా రేషన్ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతుంది. ఎర్రగొండపాలెం కేంద్రంగా వందల టన్నుల రేషన్ బియ్యం నిత్యం డీలర్ల నుంచి కొనుగోలు చేసి పాలిష్ చేస్తున్నారు. ఇందులో విశేషం ఏమిటంటే డీలర్లకు చేరాల్సిన బియ్యం బస్తాలను కొన్నింటిని ఎర్రగొండపాలెంలోని రేషన్ గోడౌన్ నుంచి నేరుగా రైస్ మిల్లు కు తరలించి అక్కడ పాలిష్ చేస్తున్నారు. డీలర్లకు నేరుగా 12 రూపాయల రైస్ మిల్ నిర్వాహకులు చెల్లిస్తు ఇతర జిల్లాలకు పాలిష్ చేసిన బియ్యాని తెల్ల గోతాలలో మార్చి రూ.30లకు విక్రయించి కోట్లు గడిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాక మార్కాపురం, నంద్యాల, ఆత్మకూరు, వినుకొండ, మాచర్ల, బొల్లపల్లి, త్రిపురాంతకం తదితర ప్రాంతాల నుంచి ఆటోలు, లారీల ద్వారా రేషన్ బియ్యాన్ని తీసుకొచ్చి రాత్రికి రాత్రి విక్రయిస్తున్నారు. అయితే గత ఐదు సంవత్సరాల క్రితం నిల్వల పై కర్నూలు జిల్లా పోలీసు అధికారులకు పట్టుబడి సీజ్ చేసినా నేటికీ యదేచ్ఛగా వందల టన్నుల వ్యాపారం సదుస్తుంది. అయితే పట్టించుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పచ్చ జెండా ఊపి అక్రమ వ్యాపారానికి మద్దతు ఇవ్వడం విశేషం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఎర్రగొండపాలెంలో జరుగుతున్న రేషన్ మాఫియా అగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇసుక రవాణా చేసే లారీలు రిజిస్టర్ చేసికోవాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)

ఉచిత ఇసుక విధానాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగా ఇసుక రవాణ చేసే లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా లారీ యజమానులకు సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఇసుక సమన్వయ శాఖల అధికారులు, లారీ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఉచిత ఇసుక విధాన పాలసీపై వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు పంపిణీ విధానం ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆన్ లైన్ ద్వారా లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంత వరకు (తరువాయి 4లో...)

గణేశునికి ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)

పొదిలి పట్టణంలోని విశ్వనాధపురంలో గల రాములవారి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సోమవారం సాయంత్రం షణ్ముఖ వెలుగు దిన పత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ, మోహన సుందరి, సాయి లేఖన, షణ్ముఖ ప్రియలు కలిసి కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని గజమాలతో ఎంతో అందంగా అలంకరించారు. అనంతరం పూజా కార్యక్రమాలు సిమ్మయ్య పంతులు చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీర్వచనాలు అందుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. వినాయక మండప కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి), మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, ఆర్ఎంపి వైద్యులు యర్రం వెంకటరెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దివ్వెల మురళీలు పూజా కార్యక్రమానికి హాజరై స్వామి వారి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్య క్రమంలో వినాయక మండప



వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 9)

వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బాధితులకు భరోసానిచ్చారు. సోమవారం సుమారు మూడు గంటల పాటు వరద ప్రభావిత ప్రాంతాలు అయిన జక్కంపూడి కాలనీ, చిట్టి నగర్, సితారా సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల (తరువాయి 4లో...)

గణేశునికి ప్రత్యేక పూజలు

కమిటీ సభ్యులు పుస్తెలమూరి శ్రీధర్ రెడ్డి, పాతకోట బాబుజి రెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, కే శ్యామ్ సుందర్, మాగులూరి సురేష్, సాయిరాం ప్రింటింగ్ ప్రెస్ శ్రీను, కె కృష్ణారావు, కిషోర్, అచ్యుత బాలయ్య, కల్లం కృష్ణారెడ్డి, గొలమారి విష్ణువర్ధన్ రెడ్డి, ఓబుల శెట్టి రాధాకృష్ణ దాస్, యనమల ఆంజనేయులు, గొంట్ల సాయి, మారుతి, సానికొమ్ము వెంకటరెడ్డి, అంబటి ఓబులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం

11వ తేదీ సాయంత్రం జరిగే

మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 11వ తేదీ సామూహిక నిమజ్జనం కార్యక్రమం నెల్లూరు గ్రామ దేవత ఇరుకళల అమ్మవారి పాదాల చెంత అంగరంగ వైభవంగా జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు అందరూ తరలివచ్చి మహిళా శోభాయాత్ర మరియు గంగా హారతి కార్యక్రమంలో పాల్గొనాలని అందరికీ పిలుపునిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గౌరవ దేవాదాయ శాఖ మంత్రి సహాయ సహకారాలతో 14 దేవస్థానాలు ప్రసాదాలు భక్తులకు వితరణ చేయడం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, గణేష్ ఉత్సవ కమిటీ పి. సురేంద్ర రెడ్డి, పిట్టి సత్య నాగేశ్వర రావు, బయ్యా వాసు, మోహన్ రావు, మండ్ల ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణా చేసే లారీలు రిజిస్టర్ చేసికోవాలి

ఈ వార్తను మొదటి పేజీలో ప్రచురించాలి. ఫొటో నెం. 106, 107

70 వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహన యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎంప్యానల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నూతన ఇసుక విధానం ప్రజలకు మేలు జరిగేలా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. అదే విధంగా ట్రాన్స్ ఫోర్టర్లకు అవసరమైన సహకారాన్ని కూడా అందిస్తుందన్నారు. లారీ టిప్పర్ల కెపాసిటీని బట్టి ధరలు నిర్ణయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. లారీలు ఇసుక కోసం గంటల తరబడి ఎదురు చూడవలసిన అవసరం లేదని , ఆన్లైన్ లో బుక్ చేసుకోగానే ట్యాగ్ చేసిన వాహనదారుని మొబైల్ నెంబర్ కు టైం, స్లాట్ ఇవ్వడం జరుగుతుందని, లారీ కెపాసిటీని బట్టి ధర నిర్ణయించడం జరుగుతుందని స్పష్టం చేసారు. లారీ యజమానులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పారదర్శకంగా పాలసీ ను అమలు చేయడం జరుగుతుందని, ఇసుక రవాణాకు వాహనాల రవాణా చార్జీలను రాష్ట్రమంతటా ఒకే విధంగా ఉండేలా ప్రభుత్వం నిర్ధారిస్తుందన్నారు. ఈ సందర్భంగా లారీ యజమానులు ఉచిత ఇసుక రవాణాకు సంబంధించి రవాణా చార్జీలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాధనలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని వారికి కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మైనింగ్ డిడి జగన్నాధరావు, ఇరిగేషన్ ఎస్.ఈ మురళి కృష్ణ, మార్కాపురం మైనింగ్ ఎడి విష్ణువర్ధన్, అనుబంధశాఖల జిల్లా అధికారులు, లారీ యాజమాన్యం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

వీరాంజనేయ స్వామిలు విస్తృతంగా పర్యటించారు. మోకాళ్ల లోతు నీటిలో మంత్రులు ఇరువురు కలిసి బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు ప్రధానంగా విద్యుత్, నీటి సరఫరా లాంటి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకుని వచ్చారు. వరద నీరు ఎక్కువగా ఉండడం కారణంగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ ను నిలిపి వేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జక్కంపూడి కాలనీ లోని ప్రతీ బ్లాక్ కు విద్యుత్ ను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాత్రికి పూర్తి స్థాయిలో విద్యుత్ ను పునరుద్ధరించనున్నట్లు అధికారులు మంత్రులకు వివరించారు. మంత్రులు రవి కుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామిలు ముంపు బాధితులకు భోజనం, తాగునీరు, పాలు ఎలా అందుతున్నాయో అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గతంలో ఎన్నాడూ విజయవాడ ఈ రకంగా ముంపునకు గురికావడం చూడలేదని అన్నారు. ముంపు బారిన పడిన ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకుంటుందని మంత్రులు పేర్కొన్నారు. మరో వైపు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్థానికంగా విద్యుత్ అధికారులు చేపడుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. జక్కంపూడి కాలనీలోని సబ్ స్టేషన్ దగ్గరకు వెళ్లి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విద్యుత్ పునరుద్ధరణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న మొత్తం వెయ్యి సర్వీసులకు పూర్తి స్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే కాలనీలో కొన్ని బ్లాక్ లకు విద్యుత్ ను అందించినట్లు బాధితులు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంపై మంత్రులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. వరద నీరు కారణంగా విద్యుత్ పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగిందని, అయినా వాటిని అధిగమించి పురుద్ధరణ పనులు పూర్తి చేశామని అధికారులు వివరించారు. ఈ క్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. కాలనీలోని బాధితులందరికి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందిస్తామని తెలిపారు. నీటి ప్రవాహం అదుపులోకి వచ్చిన తరువాత కాలనీ మొత్తం శానిటేషన్ చేయిస్తామని హామి ఇచ్చారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు, బైక్ లకు ఆయా కంపెనీలతో మాట్లాడి రిపేరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వినాయక మండపానికి రూ.50116 చందా ఇచ్చిన ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ గాడి మహేంద్ర

(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 9)

పట్టణంలోని అంకాలమ్మ వీధి నందు గత ఎన్నో ఏళ్ల నుంచి వినాయకుడి బొమ్మను బహుకరణ చేస్తున్న ఆకుపాటి రమణయ్య ఇంటి వద్ద, ప్రతి సంవత్సరం నాలుగవ రోజు అన్నదానంనకు రూ.50,116 రూపాయలు బహుకరించిన హ్యూమన్ రైట్స్ చైర్మన్, గాడి మహేంద్రను కలకాలం అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని మనసారా కోరుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గణేష్ మండపము కమిటీ , తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గూటికి చాకిచెర్ల పంచాయతీ వైసీపీ సర్పంచ్

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 9)

మండల పరిధిలోని చాకిచెర్ల పంచాయతీ వైసీపీ మద్దతుతో గెలిచిన, పంచాయతీ సర్పంచ్ వీరమల్లు విజయమ్మ సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరగా, ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. సర్పంచ్‌తో పాటు 10 వ వార్డు సభ్యుడు ప్రళయకావేరి అంకయ్య, వైసీపీ నేత తోట వెంకటనారాయణ తదితరులు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుపై నమ్మకం, ఆయన కల్పిస్తున్న భరోసాతో టిడిపిలో చేరుతున్నామని సర్పంచ్ తెలిపారు. వైసీపీ పాలనలో పంచాయతీలో చిన్న అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేకపోయామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలతో పంచాయతీల్లో మళ్లీ వెలుగులు నిండుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరినవారు, ఎమ్మెల్యే నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్పంచ్‌కు హామీ ఇచ్చారు. పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో చాకిచెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 9)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ సర్పంచ్ వీరమల్లు విజయమ్మ కుమారుడు సురేష్. బాధితుల కోసం 10 వేల రూపాయల విరాళాన్ని సోమవారం అందించారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పొడపాటి సుధాకర్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో చాకిచెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున పాల్గొన్నారు.

డీప్‌బోర్‌కు మరమ్మతులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)

పొదిలి 3వ వార్డులో డీప్ బోర్ పైప్ లైన్ చెడిపోవటంతో బూత్ కన్వీనర్ షేక్ బుజ్జి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డికి తెలపగా వెంటనే మున్సిపల్ కమిషనర్‌ని పైప్ లైన్ రిపేర్ చేయాలని చెప్పటంతో సోమవారం మర్మతులు చేయడం జరిగింది. జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్ పర్యవేక్షించారు.

జ్ఞాన సిద్ధి వినాయక స్వామి సందర్శించుకున్న బొజ్జల

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జీ, సెప్టెంబర్ 9)

శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలోని గాంధీవీధి నందు వెలసియున్న జ్ఞాన సిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ విశిష్ట అతిథిగా విచ్చేయడం జరిగింది. గాంధీ వీధి వాస్తవ్యుడైన మైనంపాటి దయాకర్ దంపతులు ఒక లక్ష రూపాయలు విలువచేసే వెండి ఆభరణాలు తయారుచేసి వినాయక స్వామివారికి శాసనసభ్యులుబొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. అనంతరం చిన్నపిల్లల నృత్య ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకర్షించడం జరిగింది. పిల్లలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, జ్ఞాన సిద్ధి వినాయక స్వామి నిర్వహకులు కిషోర్ మధు, కుప్పయ్య, వరదరాజులు, మహేష్, వివేక్ యంపి సీను, రాకేష్ నవీన్,మైనంపాటి సుధ, తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి అక్టోబర్ 2 వరకు స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత

కలెక్టర్ ఓ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

ఈ నెల 14 నుంచి అక్టోబర్ 2 వరకు స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత పేరుతో జిల్లాలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పి జి ఆర్ ఎస్ దరఖాస్తులు , గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఎటువంటి ఆధారాలు లేని ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డుల మంజూరు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ ను ప్రారంభించి పదేళ్లు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈనెల 14 నుండి అక్టోబర్ 1 వరకు స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత పేరుతో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2 న స్వచ్ఛభారత్ దివస్ ను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు గాను జిల్లా స్థాయిలో 15 మంది అధికారులతో ప్రత్యేక స్టీరింగ్ కమిటీని కూడా నియమించామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1 వ తేది లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక గ్రూపులు, కాలేజీ, పాఠశాల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి అందరితో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా పరిశుభ్రపరచటం, అదేవిధంగా సఫాయి మిత్రులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అందించడం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. అక్టోబర్ రెండున జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రులకు సన్మానం ఉంటాయన్నారు. మొదటగా జిల్లాలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. ఈ నెల 14న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభమవుతుందని, 15 న 5 కే రన్, 16 న తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం, 17న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం, 18 న పాఠశాల స్థాయిలో స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత గురించి సాంస్కృతిక కార్యక్రమాలు, 19 న క్విజ్, ఎస్సే రైటింగ్ పోటీలు, 20 న ఈ కార్యక్రమ ఫోటోలు, వీడియోలలను సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో అప్లోడ్ చేసి మరింతమందికి అవగాహన కలుగజేయడం, 21 న వేస్ట్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహణ, 22న గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం, 23 న సఫాయి కార్మికులకు అందుతున్న సేవల గురించి సర్వే చేయడం, 24 న సఫాయి మిత్రలకు వైద్య శిబిరాలు నిర్వహించడం, ఈ విధంగా 28 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సెప్టెంబర్ 29, 30 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలందరి భాగస్వామ్యంతో శ్రమదానం ద్వారా అపరిశుభ్రత ప్రాంతాలను పరిశుభ్రపరచే సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా హౌసింగ్ శాఖ ను సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్లకు కృషి చేయాలన్నారు. రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎటువంటి కారణాలు లేకుండా అప్లికేషన్లు తిరస్కరణ చేయవద్దన్నారు. రీఓపెన్ చేసిన అర్జీలను నిశితంగా పరిశీలించి అవసరమైన సందర్భంలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసిన డ్రైనేజీ పనులను వెంటనే శుభ్రపరచాలన్నారు. పంచాయతీల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం, జంగిల్ క్లియరెన్స్, చెత్త సేకరణ కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వున్న ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులను ఇప్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఉపాధిహామీ పనిదినాలను బాగా పెంచాలన్నారు. జిల్లాలో ఆర్వో సిస్టం లేని పాఠశాలలను వెంటనే గుర్తించి నివేదిక పంపాలన్నారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్లలో పాప లేదా బాబు ఎత్తు, బరువులను సక్రమంగా ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆన్లైన్లో చేసిన వివరాలకు, నేరుగా పరిశీలించినప్పుడు వారి ఎత్తు బరువులకు తేడా ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. అలాగే జిల్లాలో ఆధార్ కార్డు లేకుండా ఎవరూ ఉండటానికి వీల్లేదని పిల్లలకు కూడా తప్పనిసరిగా ఆధార్ కార్డు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జడ్పి సిఇవో కన్నమనాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్ పిడి దయాకర్, డీఈవో రామారావు, సర్వ శిక్ష ఏపీఒ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

గుంతల రహదారికి మోక్షం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)

తమ స్వంత నిధులతో గుంతల రహదారితో ఇబ్బందులను పొదిలి నగర పంచాయతీలోని 7వ వార్డు టీడీపీ నాయకులు తొలగించారు. వర్షాలు పడితే రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి, నీళ్లు నిలిచిపోయి, బాటసారులకు, వాహన దారులకు ఉబ్బందిగా ఉండేదని ఆ ప్రాంతం వాసులు తెలిపారు. స్పందించిన 7వ వార్డు స్థానిక టీడీపీ నాయకులు ముల్లా బాజీ,షేక్ షరీఫ్,ముల్లా మునీర్, షేక్ ఖాసీం షాహిద్, డి. రాజేష్‌లు కలసి గుంతలు పడిన రోడ్డును మట్టి పోసి అందరికీ ఉపయోగకరమైన పని చేయడంతో స్థానికులు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, అభినందించారు.

డిసిసి అధ్యక్షుడిగా చేవూరి దేవకుమార్ రెడ్డి నాలుగోసారిగా తిరిగి ఎన్నిక

దేవ కుమార్‌రెడ్డికి అభినందనలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నేతలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చేవూరు దేవకుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆయన వరుసగా నాలుగోసారి ఎన్నిక కావడం విశేషం. గతంలో రాష్ట్రంలో ఉన్న పీసీసీ అధ్యక్షుల్లో రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజనాథ్ నాయకత్వంలో కూడా ఆయన పని చేశారు. తిరిగి ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో కూడా ఆయనకు నెల్లూరు జిల్లా డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. వరుసగా నాలుగోసారి ఎన్నికైన చేవూరు దేవకుమార్ రెడ్డిని జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నేతలు అభినందించారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తపరిచారు. ఆయన మొట్టమొదటి నుంచి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నాలుగవసారి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగడం కోసం మెరుపు.

టీడీపీలో చేరిన గొల్లకందుకూరు గ్రామ సర్పంచ్ బెల్లంకొండ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామ సర్పంచ్ బెల్లంకొండ దొరసానమ్మ ఆమె భర్త బెల్లంకొండ పెంచల నారాయణ వైసీపీకి రాజీనామా చేసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు పూర్వ వైభవం. అభివృద్ధి కార్యక్రమాల్లో అన్నిరకాలుగా వారిని భాస్వాములను చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు సరైన గౌరవం లేదు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో అన్ని రకాలుగా గౌరవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివారెడ్డి, దయాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, బుజ్జి రెడ్డి, వెంకట రమణయ్య, పుండయ్య, గుడి మస్తానయ్య, లచ్చారెడ్డి, ,శ్రీకాంత్, అజయ్, కిష్టయ్య, రామచంద్రయ్య, దినేష్, రమేష్, మణి, కిరణ్, వెంకటేష్, శ్రీహరి, అంకయ్య, సుధాకర్, మహేంద్ర, పెంచాలబాబు, హరి, నారాయణ, కన్నయ్య, మస్తానయ్య, శీను, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలోగా ప్రజా సమస్యలను పరిష్కరించండి

అదనపు కమిషనర్ శర్మద

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ కమిషనర్ సూర్యతేజ ప్రస్తుతం విజయవాడలో వరద సహాయక చర్యల విధుల్లో ఉన్న కారణంగా ఆయన ఆదేశాల మేరకు ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనధికార కట్టడములు, కాలువల పూడికలు, ఆస్తి పన్నులకు సంభందించిన అంశాలపై ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలపు సమస్యలను అధిగమించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, అండర్ బ్రిడ్జిలలో వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 5, టౌన్ ప్లానింగ్ - 7, పబ్లిక్ హెల్త్ - 3, హౌస్ ఫర్ ఆల్ - 3, ఆర్పోస్ - 1, మొత్తం 19 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి, ఈ.ఈ.సంజయ్,సిటీ ప్లానర్ దేవీ కుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాయకపురంలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 9)

విజయవాడ పాయకపురంలో వరద ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. రైతు బజార్ రోడ్డులో వరద నీరు ఉన్న ప్రాంతాల్లో బాధితులను మంత్రి పరామర్శించారు. పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును మంత్రి నారాయణ పరిశీలించారు. శానిటేషన్ లో భాగంగా డ్రైనేజీ పై బ్లీచింగ్ చల్లిన మంత్రి. పాయకాపురంలో కొన్ని ప్రాంతాల్లో నీరు ఇంకా నిల్వ ఉంది. రేపు సాయంత్రానికి మొత్తం నీరు తగ్గిపోతుంది. నీరు తగ్గిన 24 గంటల్లో గా సాధారణ పరిస్థితి తీసుకొస్తామన్నారు. వరద తగ్గిన ప్రాంతాల్లో రేపటి కల్లా శానిటేషన్ పూర్తి అవుతుందన్నారు. ఇవాళ రాత్రికి చాలా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు పూర్తి చేస్తామన్నారు. వర్షం రావడం వల్ల కొద్దిగా పనులకు అంతరాయం కలిగింది. డ్రైనేజ్ పనులపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టామన్నారు. నీరు ఉన్నప్పటికీ చెత్తను తొలగించకుంటే అంటు వ్యాధులు వస్తాయి. అందుకే నీటిలో ఉన్న చెత్త తొలగిస్తున్నాం. వైద్యారోగ్య శాఖతో కలిసి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

వినాయక పూజలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల కుటుంబం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 9)

వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు, 20వ వార్డు నందు ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలలో పూజా కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి సర్పంచ్ దద్దాల మంజు భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పులి శాంతి, 20 వార్డు కౌన్సిలర్ దీపిక,ఈర్ల శీను,కంటూ కేశవ, మోటు,షబ్బీర్, ఖాజా, పుట్ట మణి , ఎల్ల శ్రీకాంత్, పుట్ట నాగబాబు, నర్సింగ్, లక్ష్మయ్య, నర్సింగు, నరసింహ, చిన్ని గారి కొండలు, కంటు శీను, కృష్ణ, యోగయ్య, తోక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాయి నగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 9)
సాయి నగర్ గణేష్‌ని ఉత్సవాల సందర్భంగా సాయి నగర్ గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కనిగిరి తాలూకా అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ , బిజెపి నాయకులు ఓలేటి రాధాకృష్ణమూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ముందుగా సాయి నగర్ విగ్రహ కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు సంగుభోట్ల ఇందు కుమార్ శర్మ , సురభి సాయి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్‌ని ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రజల్లో ఐక్యత పెంపొందుతుందన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన మహిళలు యువకులకు బ్రాహ్మణ సంఘం నాయకులు ఇయర్ బర్డ్స్ బహుమతిని అందజేశారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ విగ్రహ కమిటీ నాయకులు సింగంపల్లి రాంప్రసాద్ , సురేష్ చంద్ర, తిరుపతయ్య, నాగ ప్రసాద్, కృష్ణమూర్తి, నామ వెంకటేశ్వర్లు, వర్మ, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి రూ.85వేల చెక్కును అందించిన బోనేని

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 9)
గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు రూ. 85000లను నియోజకవర్గ ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి సోమవారం ఉదయం అందజేశారు. వరద బాధితుల సహాయార్థం దాతల సహకారంతో సేకరించిన నగదును ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ద్వారా సీఎం సహాయనిధికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బోనేని వెంకటేశ్వర్లును, దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బూనబోయిన చంద్రశేఖర్, పందనబోయిన భూపాల్, ఓబుల్ రెడ్డి, అంకయ్య, పుల్లయ్య, శేఖర్, తిరుపతయ్య, అరవింద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలి

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 9)
గిద్దలూరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మండల అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ఎంపీడీఓలతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే వాటిని పరిష్కారం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో నాణ్యతా లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని, త్రాగునీటి సమస్యలు, రహదారుల సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయాలని, గ్రామాల్లోని రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని వర్షాకాల సమయంలో వారికీ తగిన సూచనలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో అసంపూర్తిగా ప్రభుత్వ భవనాలను పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజా సంక్షేమం కోసమేనని, ప్రతీ అధికారి గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన ఎంపీడీఓ అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయం కోసం మేము సైతం అంటూ ముందుకు కదిలిన స్నేహ హస్తం

వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ
400 కుటుంబాలకు సాయం
స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్‌కు ధన్యవాదాలు తెలిపిన వరద ముంపు ప్రాంత ప్రజలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 9)
వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు స్నేహ హస్తం(నిత్యవసర సరుకులు) అందించే చేయూత కార్యక్రమాన్ని కనిగిరిలో జండా ఊపి ప్రారంభించిన డాక్టర్ పెరుగు మురళి కృష్ణ, ప్రభుత్వ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ కలాం, టిడిపి నాయకులు షేక్ జంషీర్ భాష, శాలివాహన రాష్ట్ర కార్యదర్శి కె ఓబులేసు, దుర్గం మెకానిక్ అండ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదామ్ బేగ్ విజయవాడ వెళ్లే (నిత్యవసర సరుకుల రవాణా)వాహనాలను ప్రారంభించారు. విజయవాడ లంక గ్రామాలకు (సుమారు 400 కుటుంబాలకు)నిత్యవసర సరుకులు, కూరగాయలు, రొట్టెలు, వృద్ధులకు, గర్భిణీలకు దుప్పట్లు గుడిసెల్లో నివాసం ఉంటున్న వృద్ధ మహిళలకు కొంతమేర ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతంలో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని స్నేహ హస్తం మిత్ర బృందం తెలిసిన స్నేహితుల సహకారంతో అన్నవరపు లంక మరియు లంక గ్రామానికి నిత్యవసర వస్తువుల అందించడం జరిగిందని అన్నారు ఎంతో శ్రమకోర్చి మా మిత్ర బృందం చాలా దూరం రహదారి ప్రయాణం చేసి ప్రయాణ సౌకర్యం లేని లంక గ్రామంలో పడవలో ప్రయాణించి వరద బాధితులకు అందజేశామని తెలిపారు తమ మిత్ర బృందం నేరుగా బాధితులకు సహాయాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మా వెన్నంటే ఉండి సలహాలు సూచనలు అందిస్తూ సేవా కార్యక్రమంలో పాల్గొన్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బి.వి.సాగర్, స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ మిత్ర బృందానికి, సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వరద బాధితులకు తనవంతు సాయంగా ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)
విజయవాడకు భారీ వరద పోటెత్తి ఎంతోమంది ఆహారానికి కూడా ఇబ్బంది పడుతున్న తీరు తనను కలిచివేస్తున్నదని అందుకే వరద బాధితులను ఆదుకునేందుకు వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తన వంతు సహాయంగా ఒక నెల వేతనం రూ.1,75,000 చెక్కును వైయస్సార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి పంపారు. త్వరగా ఈ విపత్తు నుంచి విజయవాడ ప్రజలు సురక్షితులు కావాలని కోరుకుంటున్నానని తెలిపారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

ట్రాక్టర్ పై నుంచి కిందపడి యువకుడు మృతి
కావలిలో సంఘటన
బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు. సెప్టెంబర్ 9)
నెల్లూరు జిల్లాలో వినాయకుని నిమజ్జనంలో సోమవారం అపశృతి చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు ట్రాక్టరు కింద పడి ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలు..కావలి పట్టణంలోని ఇంద్ర నగర్‌కు చెందిన మొగిలి. రమేష్ (27) సోమవారం మూడోరోజు వినాయకుడి నిమజ్జనానికి తుమ్మలపెంట వెళుతుండగా కోళ్లదిన్నె గిరిజన కాలనీ సమీపంలో ట్రాక్టర్ పైనుంచి కింద పడ్డాడు. టైరు అతడు పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కావలి ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వేరే వైద్యశాలకు వచ్చి బోరున విలపించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జీవన్ జ్యోతి కళాశాల విద్యార్థులు సేకరించిన రూ.1,30,600 ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి అందజేత

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 9)
గిద్దలూరు పట్టణంలోని జీవన జ్యోతి కళాశాల విద్యార్థులు సేకరించిన లక్షా ముప్పై వేల ఆరు వందల నిధిని వరద బాధితులకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ద్వారా సిఎం సహాయనిధికి అందజేశారు. వరద బాధితులకు సహాయం సేకరించిన విద్యార్థులను, అధ్యాపకులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు.

గిద్దలూరులో వైభవంగా గణేష్ నిమజ్జనం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 9)
గిద్దలూరు పట్టణంతో పాటు గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గణేష్ గుడి సెంటర్ లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కొంగలవీడు రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మందిరంలో కౌన్సిలర్ లక్ష్మీదేవి రమేష్ , ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పట్టణంలోని పలు వినాయక మందిరాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం వినాయక విగ్రహాలను కె.ఎస్.పల్లె సమీపంలోని సగిలేరు కాలువలో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా గిద్దలూరు సిఐ సురేష్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

బిజెపిలో చేరిన ఆకుమళ్ళ కోటేశ్వరరావు, లాడెన్

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 9)
గిద్దలూరు పట్టణానికి చెందిన ప్రముఖ బీసీ నాయకుడు ఆకుమల్ల కోటేశ్వరరావు, నూర్ భాషా సంఘం నాయకులు లాడెన్ లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో విజయవాడలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీలను బిజెపి వైపు మరలేందుకు కృషి చేస్తామని అన్నారు. బీసీలు వెనుకబడిన హరిజన గిరిజన వర్గాలకు భారతీయ జనతా పార్టీలో ఉన్న ప్రాధాన్యత మరే రాజకీయ పార్టీలో లేదని అన్నారు. కాంగ్రెస్, వైఎస్సార్ సీపీ తదితర పార్టీలన్నీ కుటుంబ పార్టీలను బిజెపి ఒకటే జాతీయ భావాలు గల దేశభక్తి గల పార్టీ అని అన్నారు.

ఘనంగా కదిరిబాబురావు విద్యాసంస్థల గణపతి నిమజ్జన మహోత్సవం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 9)
కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన గణపతికి సోమవారం వైభవంగా నిమజ్జన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టరుమీద గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి అనంతరం బ్యాండ్ మేళాలు, బాణసంచా కాల్చుతూ విద్యార్థులు సిబ్బంది రంగులు చల్లుకుంటూ కోలాహలంగా నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్నగౌడ్, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు ఉన్నారు.

సత్వర చర్యలతో బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 68 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 9)
ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్)యస్.వి.శ్రీధర్ రావు,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు మరియు పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, జాబ్ మోసాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి విన్నవించుకున్నారు. తన వద్ద ఉన్న ఆర్థోపెడిక్ సంబంధించిన స్కానింగ్ మిషన్ ని నెల్లూరుకు చెందిన ఒక వ్యక్తి ఒక సంవత్సరం వరకు నెలకు రూ.10,000 చొప్పున లీజుకు తీసుకొని లీజు డబ్బులు మొదట సక్రమంగా చెల్లించి తర్వాత ఒక సంవత్సరం నుండి లీజు డబ్బులు చెల్లించకుండా మోసం చేస్తున్నాడని ఒక మెడికల్ ఆఫీసర్ ఫిర్యాదు చేశారు. తన కుమారునికి ఒంగోలు కలెక్టరేట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి కృష్ణా జిల్లా, చందర్లపాడు మండలంకు చెందిన ఒక వ్యక్తి తన వద్ద రూ.1,50,000 తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని ఒంగోలు మండలంకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేసింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు తాలూకా సీఐ కె.అజయ్ కుమార్, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర, టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 9)
విజయవాడ వరద బాధితుల సహాయక చర్యలో భాగంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మండలం తెలుగుదేశం పార్టీ నేత యాదవ శ్రీనివాసులు బేటి అయ్యారు ఈ సందర్భంగా ఉగ్ర యారవ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర యంత్రాంగమంతా కలిసి బాధితులకు సహాయక చర్యలు అందిస్తున్నట్లు తెలిపారు వారం పది రోజుల నుండి అవిశ్రాంతిగా పని చేస్తున్న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు బాధితులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం రాష్ట్ర ప్రభుత్వ పనితీరు సూచిస్తుందని ఉగ్ర యారవ పేర్కొన్నారు.

వేలం పాటలో వినాయకుని లడ్డు కైవసం చేసుకున్న ఎంపీటీసీ ఉడుముల

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 9)
హనుమంతునిపాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద వినాయకుని లడ్డును వేలం పాటలో రూ.75,000లకు స్థానికి ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి కైవసం చేసుకున్నారు. గత రెండు సంవత్సరం లు పాటు, ఈ సంవత్సరం వరుసగా వేలం పాటలో లడ్డు దక్కించున్న ఎంపీటీసీ ని గ్రామస్తులు ,కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ సర్వ విగ్నాలు తొలగి ఆ స్వామి వారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని అయన ఆకాంక్షించారు.

ఘనంగా రావూరి బుజ్జి జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)
తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి బుజ్జి జన్మదిన వేడుకలు గోరంట్ల మల్టీప్లెక్స్ దగ్గర ఘనంగా నిర్వహించారు. తన అభిమానుల మధ్య రావూరి బుజ్జి కేక్ కట్ చేశారు. అభిమానులు రావూరి బుజ్జి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరావు ఆర్యవైశ్య నాయకులు సుబ్బారావు గుప్తా తెలుగుదేశం జనసేనా పార్టీ నాయకులు సురేష్ బొడ్డు, మంచాల వెంకటేశ్వర్లు, పసుపులేటి సాయి ప్రవీణ్, పెండ్యాల శ్రీనివాసరావు, కోనంగి శీను, ఆకుల రామకృష్ణ, ముత్తు బాబి సుబ్బు, విజయ్ రెడ్డి, సండే సతీష్ కార్తీక్, రావూరి బుజ్జి అభిమానులు పాల్గొన్నారు.

జగన్ వికృత రాజకీయానికి తెలుగుజాతి ఎంతో నరకాన్ని చవిచూసింది

ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 9)
జగన్ వికృత రాజకీయానికి తెలుగుజాతి ఎంతో నరకాన్ని చవిచూసిందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. 40 ఏళ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిస్వార్థ ప్రజాసేవకై అంకితమై కోట్లాది కుటుంబాల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కుట్రలతో జైలు పాలు చేసి నేటికీ ఏడాది పూర్తి అయిందని ఆయన అన్నారు. ఆనాడు జగన్ వికృత చేష్టలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని ఆ సంఘటనతో తెలుగు ప్రజలు నియంత పాలను చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ గెలుపు తమ గెలుపుగా భావించి అహర్నిశలు శ్రమించి తెలుగుదేశం పార్టీకి భారీ విజయాన్ని అందించారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతకు సైతం పనికిరాడిన విధంగా తీర్పు ఇచ్చి 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీలతో ఇచ్చిన గెలుపును తమపై ఉంచిన బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ప్రజలకు నిస్వార్థపూరితంగా సేవ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నాడని అన్నారు. గతంలో రాష్ట్రంలో నెలకొల్పిన పరిశ్రమలు నియంత పోకడలను భరించలేక రాష్ట్రం నుంచి వెను తిరిగాయని, తిరిగి వాటిని రాష్ట్రంలో పునర్నిర్మించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ముందున్న లక్ష్యమన్నారు.

కామ్రేడ్ మావోకు నివాళి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)
మార్క్సిస్టు మహోపాధ్యాయుడు విప్లవ జోహార్లు అర్పించారు. 48వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్)ఎన్‌డీ నివాళు లర్పించారు. పీడిత ప్రజల రాజ్య స్థాపనే ధ్యేయంగా పోరాడి చైనాలో సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసిన జనచైన నేత చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ కామ్రేడ్ మావోకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ చిట్టి పాటి వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ మావో మరణించి 48 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనంలో మావో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చిట్టిపాటి మాట్లాడుతూ...వ్యవసాయక దేశమైన చైనాలో విప్లవపార్టీ నాయకత్వంలో ప్రజాయుద్ధపంథా ద్వారా సోషలిస్టు రాజ్యాన్ని 1949 లో కామ్రేడ్ మావో సాధించారని ఆయన వివరించారు. భారతదేశం కన్నా రెండు సంవత్సరాల వెనుక విప్లవాన్ని సాధించినప్పటికీ చైనా నేడు ప్రపంచంలో అగ్రదేశంగా అభివృద్ధి చెందిన దేశంగా నిలిచింద న్నారు.భారతదేశం వ్యవసాయక దేశం అయినందున అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించేందుకు కామ్రేడ్ మావో చూపిన ప్రజాయుద్ధ పంథాలో విప్లవోద్యమం సాగుతుందని ఆయన వివరించారు. మావో చూపిన విప్లవబాట వెనకబడిన దేశాలన్నింటికీ ఆదర్శంగా అనుచర నీయంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ మోహన్, మోజెస్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు..

నిమజ్జనానికి తరలిన గణనాథుడు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 9)
వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బి చేర్లోపల్లి గ్రామంలో శుక్రవారం మండపాలలో కొలువైన గణనాయకుల విగ్రహాలను సోమవారం బి చేర్లోపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. యువత ఆనంద ఉత్సవాలతో కుంకుమలు చల్లుకుంటూ, డ్రమ్స్ వాయిద్యాలు డీజే సౌండ్ నడుమ ఊరేగింపుగా చిన్నారులు కేరింతలు,

సంబరాలు చేసుకుంటూ చెరువుకు విగ్రహాలను తరలించి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరు పాల్గొన్నారు.

చెట్టుకొమ్మలు తొలగించిన విద్యుత్ సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 9)
పొదిలి పట్టణంలోని మెయిన్ రోడ్డు మహా లక్ష్మమ్మ అరుగు వద్ద విద్యుత్ తీగలకి భారీ చెట్టుకొమ్మలు అడ్డుపడి గత పది సంవత్సరాలుగా స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం గురించి స్థానికులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌కి విన్నవించుకున్నారు. అనంతరం గునుపూడి భాస్కర్ చొరవతో వెంటనే పొదిలి పట్టణ కరెంట్ ఏఈ అంకబాబు లైన్మెన్ శివరామకృష్ణ, మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి చెట్టు కొమ్మలను తొలగించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఎన్నికల సమయంలో స్థానికులు విన్నవించుకున్న ఈ సమస్యను గునుపూడి భాస్కర్ నెరవేరుస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని అక్కడి స్థానికులు, తదితరులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, సామి రాజా, దివ్వెల మురళి, సోమిశెట్టి శ్రీదేవి, మద్దూరి కోటి, స్థానిక నివాస మహిళలు, తదితరులు పాల్గొని గునుపూడి భాస్కర్ చేసిన సేవలను ఎన్నడు మరువలేనివన్నారు. పదేళ్ల నుంచి ఉన్న మా ఈ సమస్యను పరిష్కరించారని అభినందించారు.

వైసీపీ మూకలను తక్షణమే అరెస్ట్ చేయాలి

వడ్డెరలకు న్యాయం జరగాలి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 9)
మాచర్ల పట్టణంలో వడ్డెర కులస్తులను టార్గెట్ చేసుకొని వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయని మాచర్ల తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి, వడ్డెరలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక 2వ వార్డ్ లో వైసీపీ కి చెందిన కొంతమంది దుండగలు తెలుగుదేశం పార్టీకి చెందిన వడ్డెర సామాజిక వర్గం యువతను పరుష పదజాలంతో దూషించుకుంటూ, దాడులకు తెగబడటం హేయనీ యమన్నారు. రాష్ట్రంలో వైసీపీ భూస్థాపితమైనా మాచర్లలో ప్రేరేపిత వైసిపి రౌడీ మూకలు అలజడులు సృష్టిస్తున్నారని ఆయన వాపోయారు. దాడి చేసిన వైసీపీ దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని పట్టణ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వడ్డెర కులస్తులు,వడ్డెర సామాజిక వర్గం యువత ధర్నా చేశారు.

ప్రతి ఒక్కరూ శక్తి మేర వరద బాధితులకు విరాళాలు ఇవ్వాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

భావం, రాగం, తాళంను సమన్వయ పరుస్తూ నవరసాలను ఒకే వేదికపై కళ్ళు,కాళ్ళు, చేతులు ముఖ కండరాల సంజ్ఞలతో ప్రదర్శించే అద్భుత అభినయమే భరతనాట్యం. మన సనాతన ధర్మం,సంస్కృతి, ఆచారాలను కొనసాగిస్తూ భరతనాట్య ప్రదర్శనను బోధిస్తున్న గురువులకు, అభ్యసిస్తున్న విద్యార్థులకు అభినందనలు అని జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరద బాధితులకు ఆరు కోట్ల రూపాయల వ్యక్తిగత సంపాదన నుంచి పవన్ కళ్యాణ్ విరాళం ఇచ్చారు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారాయణ స్ఫూర్తి తో నెల్లూరు లో విరాళాలు నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధికి చేరేటట్లు సేకరిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ శక్తి మేరకు విరాళాలు ఇచ్చి బాధితులను ఆదుకోవాలన్నారు.

మన సాంప్రదాయాలను గౌరవించాలి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిన్నెర మాల్యాద్రి

నెల్లూరు సిటీ 14వ డివిజన్, బాలాజీ నగర్ కిన్నెర మాల్యాద్రి యువసేన ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి ఉత్సవాలలో భాగం గా ఆదివారం నాడు ఏర్పాటు చేసిన భరతనాట్య ప్రదర్శనకు అతిథిగా జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, తెలుగుదేశం నాయకులు కిన్నెర మూల్యాద్రి,సాగర్ పాల్గొని నృత్య కళాకారులకు జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతటా వైభవంగా జరుపుకునే వినాయక చవితి ఉత్సవాల్లో భరతనాట్య ప్రదర్శనను ఒక భాగం చేయడం అభినందనీయదగ్గ విషయమన్నారు. మన సంస్కృతిని సంప్రదాయాలను సనాతన ధర్మాన్ని కాపాడుతున్న గురువులకు శిష్యులకు అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాలు వినాయక చవితి చేసుకోవాలంటే కూడా పన్ను వసూలు చేసిన పరిస్థితి అందుకే డిపాజిట్లు కోల్పోయారన్నారు. వైభవంగా జరుగుతున్న హిందూ వేడుకలలో సాంస్కృతి కార్యక్రమాలు తప్పనిసరిగా ఉండేటట్లు చూసుకొని మన సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ తరఫున ఆహ్వానించి మిత్రులు పవన్ కళ్యాణ్ గారి మీద ప్రేమను జనసేన మీద అభిమానాన్ని చాటుకున్నారు,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. జనసేన పార్టీ తరఫున అందరికీ అందుబాటులో ఉంటాం. ప్రజలకు ఏ కష్టం సమస్య ఉన్నా కూడా జనసేన వేదికగా వారి తరఫున నిలబడతామని అని తెలిపారు.

వరద సహాయక చర్యల్లో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

వరద బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

విజయవాడ 54వ డివిజన్‌లో రేషన్ అందజేత

ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుందని భరోసా

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 9)

విజయవాడలో ఇటీవల వచ్చిన వరదలకు జనజీవనం అస్తవ్యస్తమైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. సోమవారం విజయవాడ నగరంలో పర్యటించి బాధితులకు అండగా నిలుస్తున్నారు. వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం చూపుతూ ప్రభుత్వం తరఫున భరోసా అందిస్తున్నారు. విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలోని 54వ డివిజన్ పరిధిలో వించ్ పేట, మహంతి పురం, గాంధీ బొమ్మ ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వం సమకూర్చిన రేషన్‌ను అందిస్తున్నారు. అలాగే స్థానికులకు కూరగాయలు, పండ్లు, మెడిసిన్స్, పాలు అందించారు. ప్రజలకు ఇంకా అందాల్సిన సేవలు, ఇతర వసతులపై ఆరా తీశారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సీఎం చంద్రబాబు నాయుడుగారి సారధ్యంలో ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్య పడొద్దని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధైర్యం చెప్పారు.

నగరంలో మంచినీటి సమస్యలు పరిష్కరించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 9)

ఒంగోలు నగరంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్‌కి సిపిఎం, సిపిఐ ఒంగోలు నగర కమిటీల ఆధ్వర్యంలో అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ నగరంలో తీవ్రంగా ఉన్న మంచినీటి సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నగరంలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేయాలని, పోతురాజు కాలువ ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని, వర్షాలకు వచ్చే నీరు బయటకు పోయే మార్గాలను కాలవలలో పూడిక తీయించాలని , నగరంలో బాలాజీ నగర్, మర్రి చెట్టు అవతల శ్మశానాలు ఏర్పాటు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని , కుక్కల బెడద నుండి ప్రజలను చిన్నపిల్లలను కాపాడాలని కోరారు టిడ్కో ఇళ్ళ సమస్యలను పరిష్కరించి వారికి కేటాయించాలని ,స్మార్ట్ సిటీ కోసం నిధులు రాబట్టాలని కోరారు .9వ డివిజన్లో రాజీవ్ గృహకల్ప ఇందిరమ్మ కాలనీ జర్నలిస్ట్ కాలనీలా వర్షపు నీరు పోయే మెయిన్ కాలువ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. కమిషనర్ గారు ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు ఎస్ హనుమంతరావు,మారెళ్ళ సుబ్బారావు,సిపిఐ నగరనాయకులు యు.ప్రకాష్ రావు, ఎస్టి సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు ,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్ల నాటి బావిని పూడ్చిన సర్పంచ్ శ్రీనివాసరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 9)

మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో బద్వీడు, పెగలపాడు, బోయిద గుంపుల, వెళ్లే రహదారిలో గత 50 సంవత్సరాల నుంచి ఊరు చివర బావి ఉండేది. ఆ భావితో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతుండేవారు. గతంలో ఈ బావిలో పశువులు, మనుషులు, చిన్నపిల్లలు , తరచుగా జారి పడి ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా అర్హదారిపై స్కూల్ బస్సులు నిత్యం వెళ్ళేవి. ఇప్పుడు ఏమి జరుగుతుందోనని డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతూ జాగ్రత్తగా వెళ్లేవారు. వర్షం పడితే బావి నిండి రోడ్డుపైకి నీరు చేరుకుండేవి. ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి నీరు బావిలోకి చేరి పూర్తిగా నిండి అనేక అవస్థలు పడుతూ ఉన్నారు. కొంతమంది గ్రామస్తులు ఈ సమస్యను గ్రామ సర్పంచి ఆకుమల్ల శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి జేసీబీతో మట్టి తోలించి బావి పూడ్చి వేశారు. గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో అర్హులైన ప్రతి రైతు హార్టికల్చర్ మొక్కలను పొలాలలో నాటుకోవాలని మండల ఎంపీడీవో రాజ్ కుమార్ నాయక్ అన్నారు. మండల ఎంపీడీవో సోమవారం బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో హార్టికల్చర్ మొక్కలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణానికి మొక్కలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకోటయ్య, టిఏ రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ప్రాంతంలో కలుషిత నీరు చూసి భయాందోళనకు గురైన భక్తులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 9)

ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ పరిధిలో అలాగాయపాలెం సముద్ర తీరంలో నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఆక్వా హేచరీల పైపుల నుంచి సముద్రంలోకి వదులుతున్న కలుషిత నీరు వల్ల సముద్రంలో నీరు నల్లగా మారడంతో నిమజ్జనానికి వచ్చిన గణేష్ భక్తులు సముద్రంలో ఉన్న కలుషిత నీరును చూసి భయాందోళనకు గురయ్యారు. నిమజ్జనానికి వచ్చిన భక్తులు స్నానం ఆచరించడం ఆనవాయితి . అయితే అక్కడ కలుషిత నీరును చూసి భక్తులు స్నానం చేయకుండానే వెనుతిరిగారు. ఇలా తిరిగి రావడానికి సముద్ర తీరాన హేచరీల నిర్వాహకం అని భక్తులు వాపోయారు. ఇలా కలుషిత నీరును సముద్రం లోనికి పంపిస్తూ ఉంటే పంచాయతీ, రెవెన్యూ శాఖ, పొల్యూషన్ శాఖ, పోలీస్ శాఖ ఏం చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు.

విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 80 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ జి. కృష్ణ కాంత్, సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

గిడ్డంగి వీధి మిత్రమండలి, చక్రి ఆధ్వర్యంలో వినాయకుని పూజలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 9)

నెల్లూరు నగరంలోని గిడ్డంగి వీధిలో వినాయక చవితి పండుగ సందర్భంగా గిడ్డంగి వీధి మిత్రమండలి, చక్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నగర డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు , సత్యం , ప్రమోద్, దువ్వూరు సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51,
NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA